A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 130 బుధవారం నవంబర్ 29- 2023 పేజీలు 4. వేల :4 /

# సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 28:

సుప్రీంకోర్టులో చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిఐడీ దాఖలు చేసిన పటీషన్‌పై అత్యున్నత కోర్టు విచారణ వాయిదా వేసింది.స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో 17 ఏ అంశంపై తీర్పు వెలువడిన తరువాతనే బెయిల్ రద్దు విచారణ జరుగుతుందని సుప్రీం ధర్మాసనం మంగళవారం స్పష్టం చేసింది. అలాగే బెయిల్ రద్దు తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది.రాజకీయ ర్యాలీలు, సమావేశాలూ నిర్వహించకుండా చంద్రబాబును కట్టడి చేయాలని కూడా సీఐడీ ఈ పిటీషన్‌లో ప్రస్తావించింది. కానీ ఆ అభ్యర్ధనను సుప్రీం తోసిపుచ్చింది. చంద్రబాబు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునని.. కానీ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి ఆయన బహిరంగంగా వ్యాఖ్యలు చేయకూడదని సుప్రీం కోర్టు షరతులు విధించింది. అలాగే ప్రభుత్వం లేదా సిఐడీ తరపున కూడా స్కిల్ కేసు గురించి బహిరంగం వ్యాఖ్యానాలు చేయరాదని చెప్పింది.ఏపీ హైకోర్టు నవంబర్ 20న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడి, ఆ పథకం కోసం కేటాయించిన నిధులను టిడీపీ ఖాతాలకు మళ్లించారనే వాదించిన సీఐడీ.. ఎలాంటి ఆధారాలూ సమర్పించలేదంటూ ఏపీ హైకోర్టు పూర్తిస్థాయి చంద్రబాబుకు బెయిల్ ఇచ్చింది. కానీ ఏపీ సీఐడీ ఈ నెల 21న చంద్రబాబు బెయిల్‌ని రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

ఏపీ హైకోర్టు తమ వాదనలను పూర్తిగా వినకుండానే చంద్రబాబుకు సాధారణ బెయిల్ మంజూరు చేసిందని సుప్రీం కోర్టులో సిఐడి వాదించింది. హైకోర్టు తన పరిధి దాటి తీర్పులో వ్యాఖ్యలు చేసిందని.. సిఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ పిటీషన్ డిసెంబర్ 8వ తేదీ లోపు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది



## ఏపీ లో ఫిబ్రవరి 2న ఎలక్షన్ కోడ్.

### -మార్చి 6న ఎన్నికలు
### -3 కోట్ల 69 లక్షల మంది ఓటర్లు.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 28:

ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. 2024 ఫిబ్రవరి 2న ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి 6న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపద్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఏపీలో విమర్శలు ప్రతి విమర్శలు మధ్య ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టు తయారుచేసింది. తన కార్యక్రమాలు ముమ్మరం చేసింది.ఓ వైపు ఈవీఎం ల మీద అవగాహన కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది.ఇక తాజాగా ఏపీలో వున్న ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది.ఇక ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది.ఇక ఇందులో పురుషుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది.ఇక రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపురం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది.

## మీరు నా మనసులో ఉన్నారు

### తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ సందేశం

**-ప్రియమైన సోదర...**

**సోదరీమణులారా... నమస్కారం**


**అంటూ సోనియా ప్రసంగం**

**-దొరల తెలంగాణ పోయి ప్రజల**

**తెలంగాణ రావాలని పిలుపు**

**-మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలన్న**

**సోనియాగాంధీ**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ మంగళవారం ప్రజలకు ఓ సందేశం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ, భట్టి విక్రమార్క తదితర కాంగ్రెస్ నేతలు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ప్రియమైన తెలంగాణ సోదర.. సోదరీమణులారా.. నమస్కారం అంటూ సోనియాగాంధీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నేను మీ వద్దకు రాలేకపోతున్నాను.. కానీ మీరంతా నా మనసులో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రజల తెలంగాణగా మార్చుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలన్నారు. సోనియమ్మ అంటూ తనపై ఎంతో ప్రేమ చూపించారని, మీ ప్రేమాభిమానాలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు. మీ ప్రేమకు నేను ఎప్పుడూ కృతజ్ఞురాలినన్నారు. మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలన్నారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సందేశమిచ్చారు.

'2000 సంవత్సరంలో తెలంగాణ డిమాండ్ వెనక్కి తీసుకోమని సోనియాగాంధీ చెప్పారు' అన్న వార్తను.. అలాగే 2014లో 'ఏపీ విభజన బిల్లుకు లోక్ సభ ఆమోదం', 'తెలంగాణ బిల్లు ఆమోదం వెనుక సోనియాగాంధీ' అంటూ వచ్చిన వార్తా క్లిప్పింగ్స్‌ను వీడియోలో పొందుపరిచారు. దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ అంటూ తెలుగులో మాట్లాడారు... దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందామని పిలుపునిచ్చారు.

## కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుంది: సీఎం జగన్

తాడేపల్లి

ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రారంభోత్సవాలు, పలు ప్రాజెక్టుల పనులకు వర్చువల్ పద్ధతిలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు..12 సబ్‌స్టేషన్లను ఇవాళ ప్రారంభిస్తున్నాం... 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నామన్నారు. రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ఢోకా



లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఇప్పుడు సగటున రూ.2.4కే యూనిట్ ధర వచ్చే పరిస్థితుల్లోకి అడుగులు వేస్తున్నామన్నారు. దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్ల కోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామని, మరి కొన్నింటి పనులు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు..

## ఎవడయ్యా హైదర్.. ఎవడికి కావాలి హైదర్: కిషన్ రెడ్డి

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ పేరును మారుస్తామని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎవడు హైదర్ అని అని ఆయన ప్రశ్నించారు. ఈ నగరానికి హైదర్ పేరు అవసరమా? అని అడిగారు. హైదర్ ఎక్కడి నుంచి వచ్చాడని, ఎవడికి కావాలి హైదర్ అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే హైదర్ పేరు తీసేసి భాగ్యనగరంగా మారుస్తామని చెప్పారు. మద్రాస్ పేరును చెన్నైగా, బాంబేను ముంబైగా, కలకత్తాను కోల్ కతాగా, రాజ్ పథ్ ను కర్తవ్యపథ్ గా మార్చినప్పుడు హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చుకోవడంలో తప్పేందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బానిస మనస్తత్వాలతో కూడిన ప్రతి ఒక్కదాని పేరును మారుస్తామని కిషన్ రెడ్డి చెప్పారు. మేధావుల సలహాలను తీసుకుని మారుస్తామని తెలిపారు. ఆలోచనా విధానాల్లో కూడా మార్పును తీసుకొస్తామని అన్నారు. ముస్లింలు అన్ని విధాలుగా వెనుకబడ్డారని... వారి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.



# ప్రాజెక్టు పనులకు వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేసిన సీఎం.జగన్

### -సబ్‌స్టేషన్లు, విద్యుత్ ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా సుమారు రూ.6600 కోట్ల విలువైన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.

### -ఇది కాకుండా పునరుత్పాదక విద్యుత్ రంగంలో హెచ్‌పీసీఎల్‌తో రూ.10వేల కోట్ల విలువైన ప్రాజెక్టుపై అవగాహనా ఒప్పందం.

ఆంధ్ర ప్రగతి గడివేముల నవంబర్ 28:
ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా కడపలో 750 మెగావాట్లు సామర్థ్యం, అనంతపురంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.
వీటితో పాటు 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం.
ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ ఏమన్నారంటే...
దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచుతూ... దాదాపుగా 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించాం, కొన్నింటికి శంకుస్థాపనలు చేస్తున్నాం. సుమారు రూ.3099 కోట్ల పెట్టుబడులతో మంచి కార్యక్రమం జరుగుతుంది.
ఇటీవల గోదావరి ముంపునకు గురైన చింతూరు, వీఆర్‌పురం, కూనవరం,ఎటపాక తదితర విలీన మండలాల్లో తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లు లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి ప్రజలు చెప్పారు.
ఆ సమస్యను పరిష్కరిస్తూ.. అక్కడ సబ్‌స్టేషన్లను నిర్మించడంతో పాటు... ఇవాళ వాటిని ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నాం. ఇవాళ రూ.620 కోట్లతో 12 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నాం. రూ.2479 కోట్లతో మరో16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నాం.
ఒకవైపున ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్‌ను ప్రతి గ్రామానికి, ప్రతిరైతుకు ఇచ్చే పరిస్థితిని, వ్యవస్థను క్రియేట్ చేస్తున్నాం.
రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టాం. ఇది చేయాలంటే కెపాసిటీ సరిపోదు, ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ అభివృద్ధి చేయాలన్నారు. ఆ తర్వాత రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ పగటి పూట ఇచ్చే పరిస్థితి ఏర్పడుతుంది అని అధికారులు చెప్పారు. దీనికోసం రూ.1700 కోట్లతో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను పగటిపూటే ఇస్తున్నాం. దీంతోపాటు రైతులకు ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.49లకే యూనిట్ ధరతో సోలార్ పవర్‌ను ఆంధ్రరాష్ట్రంలో అందుబాటులోకి తీసుకొచ్చే గొప్ప అడుగు పడింది. దాదాపు 17వేల మిలియన్ యూనిట్లకు సెకీతో ఒప్పందం చేసుకున్నాం. వ్యవసాయ విద్యుత్‌కు కావాల్సిన 13వేల మిలియన్ యూనిట్లు పగటిపూటే...మరో 25 సంవత్సరాలపాటు రూ.2.49లకే అందుబాటులో ఉండేలా రైతులకు ఎలాంటి ధోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. ఇవాళ యూనిట్ సగటు ధర రూ.5.30లు పడుతున్న పరిస్థితుల నుంచి రూ.2.49లకే యూనిట్ ధర వచ్చే పరిస్థితుల్లోకి అడుగులు వేస్తున్నాం.
దీనివల్ల సెప్టెంబరు 2024కు 3వేల మెగావాట్లు, సెప్టెంబరు 2025 నాటికి మరో 3వేల మెగావాట్లు, సెప్టెంబరు 2026 నాటికి మరో 1000 మెగావాట్లు అందుబాటులోకి వస్తుంది.
ఇవి ఒకవైపు జరుగుతుంటే... ఇవాళ దాదాపుగా రూ.3099 కోట్లు సబ్‌స్టేషన్లకోసం ఖర్చుచేస్తున్నాం. వీటిలో కొన్ని సబ్‌స్టేషన్లను ప్రారంభించాం. మరికొన్నింటి పనులు ప్రారంభిస్తున్నాం.
రెండోవైపు మరో రూ. 3400 కోట్లతో దాదాపుగా 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నాం. ఇవాళ



వాటికి కూడా శంకుస్థాపన చేసుకున్నాం. వీటిన్నింటికోసం దాదాపుగా రూ. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం.
మరోవైపు అవేరా స్కూటర్స్ తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే 25వేల స్కూటర్ల ఉత్పత్తిని ప్రారంభించి విజయవాడలో నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్టు కూడా లక్ష స్కూటర్ల ఉత్పత్తి దిశగా సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. దీనికి సంబంధించి రూ.100 కోట్లతో విస్తరణ ప్రాజెక్టుకు కూడా ఇవాళ శంకుస్థాపన చేసుకుంటున్నాం.
ఈ కంపెనీలో 100 మందికి ఇప్పటికే ఉద్యోగాలు ఉన్నాయి. తాజా పెట్టుబడి వల్ల అదనపు ఉద్యోగాలు మరో 200 వస్తాయి. కొత్తగా వస్తున్న ఈ 28 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి.
ఇవాళ శంకుస్థాపన చేసుకున్న 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయి. ఇవికాక హెచ్‌పీసీఎల్‌తో మరో రూ.10 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నాం. హెచ్‌పీసీఎల్‌తో 500 మెగావాట్లు సోలార్ ప్లాంట్, మరో 500 మెగావాట్ల పవన విద్యుత్, 250 మెగావాట్ల పీఎస్‌పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ (100 మెగావాట్ల



బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్)తో కలిపి రూ.10వేల కోట్లకు సంబంధించిన ఎంఓయూ కుదుర్చుకున్నాం. దీనివల్ల దాదాపుగా మరో 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ రాబోయే రోజుల్లో వేగంగా అడుగులు ముందుకు పడి మరిన్ని ఉద్యోగఅవకాశాలతో పాటు రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ సామర్థ్యం మెరుగుపడుతుంది. వీటన్నింటివల్లా కాలుష్యరహిత క్లీన్ ఎనర్జీ అందుబాటులోకి వచ్చి, రాష్ట్ర ప్రగతిని మరింత పెంచే పరిస్థితి రావాలని మనసారా కోరుకుంటున్నాను.
పలు విద్యుత్ ప్రాజెక్టులను ఈరోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ.. ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నాం.
ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, వర్చువల్‌గా పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.
దేవుడి దయ వలన మీ అందరికీ మంచి జరగాలని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి జరిగే పరిస్థితులు రావాలని మనసారా కోరుకుంటున్నాను అని సీఎం శ్రీ వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు.

---



## నంది బాలోత్సవం ఆహ్వాన సంఘం బ్రోచర్ ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
ఈ ఏడాది డిసెంబర్ 28 29 తారీఖులలో జరిగే నంది బాలోత్సవాలను విజయవంతం చేయాలని నంది బాలోత్సవాల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్, గౌరవ సలహాదారు బి. శంకరయ్య నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ రామరాజు డాక్టర్ నాగరాజు గురుస్వాములు తెలిపారు.సోమవారం రాత్రి నంది బాలోత్సవం ఆహ్వాన సంఘం బ్రోకర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి ఏటా బాలోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ 28 29 తేదీలలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ బాలోత్సవాల్లో జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.



జ్యోతిరావు పూలే133వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ సలహాదారు డి.యస్. డి ఏ స్ హబీబుల్లా.ఈ సందర్భంగా మాయాతి సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ...వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహానీయులు, సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదాం.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ కారుడు మహాత్మ137 వ వర్ధంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
జ్యోతిరావు పూలే ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా కమిటీఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు ఎంప్లాయి విభాగం అధ్యక్షులు రామకృష్ణ,టౌన్ అధ్యక్షులు మద్దిలేటి,మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు చిన్నతనం నుంచే సామాజిక వెనకబాటుకు దోపిడీకి అవమానాలకు గురై పట్టుదలతో విద్యను అభ్యసించి ఈ దేశంలో ఉన్న తన జాతి బిడ్డలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్యతో ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యానికి పునాదులు వేశారని అలాగే పురుషులతో పాటు మహిళలు కూడా విద్యావంతులు కావాలని తన భార్య అయిన శ్రీమతి సావిత్రిబాయి పూలే కి విద్యను అందించి మహిళలను కూడా పురుషులతో సమానంగా చైతన్యపరిచిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా తెలియజేశారు అనాది నుంచి దోపిడీకి గురవుతున్న బీసీలు ఏకమై పీడిత ప్రజలుగా మిగలకుండా హక్కుల సాధన కోసమై పోరాటం చేసి భావితరాల భవిష్యత్తుకు ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యపరమైన దారులు ఏర్పాటు చేయాలని మరి బీసీల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఏకమై మన హక్కులను కాలరాస్తున్న వారిపై తిరుగుబాటు మొదలుపెట్టి రాజ్యాధికార దిశగా పయనించాలని ఈ



సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు, రామకృష్ణ, మద్దిలేటి, శ్రీరాములు, సుబ్బయ్య, రాజ్ కుమార్ కిషోర్ ,ప్రణీత్, మరియు బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించడం అయినది.

## జ్యోతిరావు పూలే ఆదర్శాలతో వైసీపీ ప్రగతి పథంలో వెళ్తున్నది.

**-ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన అసమాన సేవలను, సంస్కరణలను ఈ సందర్భంగా కొనియాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల అభ్యున్నతికై కృషి చేసి ఒక గొప్ప సామాజిక సేవకునిగా, సంఘసంస్కర్తగా అనేక విప్లవాత్మకమైన మార్పులను ఆనాడే తీసుకువచ్చిన మహనీయుడు అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, ఎంతో పోరాడిన జ్యోతిరావు పూలే మరియు వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. అనేక విద్యాసంస్థలను ప్రారంభించి చదువుతోనే ఏదైనా సాధించవచ్చు అని ఆనాడే విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేశారన్నారు. నాడే వారు బీసీ లంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ క్లాస్ అని నిరూపించారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిని వారి ఆదర్శాలను తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలను అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానాలను, హోదాలను, అవకాశాలను కల్పించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలను కొనసాగిస్తామని వారి మార్గంలో ఈ ప్రభుత్వం పయనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా, వైస్ చైర్మన్ పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు మేస చంద్రశేఖర్ వాసగిరి విజయ భాస్కర్, నంద్యాల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు పార్థుడు, కిరణ్, లక్ష్మీనారాయణ, కాల్వ నాగరాజు, రామచంద్రుడు,కత్తి శంకర్, కారు రవి కుమార్, మునయ్య, శ్రీరాములు, రహంతుల్లా, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మా భూన్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి మున్సిపల్ వైస్




చైర్మన్ పామ్ షావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్స్ విజయభాస్కర్, మేస చంద్రశేఖర్, సమ్మద్, వైసీపీ నాయకులు మునయ్య, అమృత రాజ్ ,కాల్వ నాగరాజు, గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, పార్థుడు, కిరణ్ కుమార్, రహంతుల్లా, శ్రీరాములు, విజయేశ్వర్ రెడ్డి, కత్తి శంకర్, గోరే, టైలర్ శివ, కారు రవికుమార్ ,రమేష్, పైలట్, లోకేష్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు



# సమాజ శ్రేయస్సుకు ప్రజలు సంఘటితం కావాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
బడుగు , బలహీన వర్గాల ఆశా జ్యోతి , అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త , మహిళా విధ్యాభివృద్ధికి మార్గదర్శి నిత్యా స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతి రావు పూలే 133వ వర్ధంతి సంధర్భంగా నంద్యాలలో ప్రజా సంఘాలు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రజా సంఘాల నేతలు రామినేని రాజునాయుడు , బోయ పులికొండన్న , శివకృష్ణ యాదవ్ , నాగేశ్వర రావు, ఖాదర్ , మధు గోపాల్ , షేక్ రియాజ్ , బందెల ఓబులేసు , చల్లా సురేష్ బాబు , పిన్నాపురం నాయుడు తదితరులు మాట్లాడుతూ..
మహాత్మా జ్యోతిరావు పూలె భారతదేశం లోనే మొట్టమొదటి సంఘ సంస్కర్తగా , సామాజిక తత్వవేత్తగా సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి మహాత్మ జ్యోతి రావు పూలే అని వారన్నారు.

విద్య లేనిదే వికాసం లేదు
వికాసం లేనిదే పురోగతి లేదు
పురోగతి లేనిదే ప్రగతి లేదు
ప్రగతి లేకనే శుద్రులు- అతిశూద్రులు అదో గతిపాలైనారనీ ,

ఇన్ని అనర్ధాలకు మూలము విద్య లేకపోవడమే అని పూలె అన్నారు.

సమసమాజ స్ఫూర్తి ధాత మనుషులందరు ఒకేలాగా వున్నపుడు కొందరిపై అసమానతలు ఎందుకు అని ప్రశ్నించిన పూలె 18వ దశాబ్దంలోనే స్త్రీకీ విద్య అవసరం అని చెప్పి తన భార్యకీ చదువు నేర్పించి మహిళల కొరకు పాఠశాలలు స్థాపించిన మహానుభావడు మహాత్మ జ్యోతి రావు పూలే అని వారు తెలిపారు.




## హిందువులు ముస్లింలు క్రైస్తవులు వేకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

శ్రీకాళహస్తి : నవంబర్ 28
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం బాటలో ప్రస్తుతం తరుణంలో ముస్లింలు క్రైస్తవులు వేకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక నిత్య జీవ ఆరాధన మందిరంలో క్రిస్టియన్ ముస్లింల సహోదరుల ఐక్యవేదిక మొదటిగా పాస్టర్ సుందర్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించబడినది ఈ సమావేశంలో క్రిస్టియన్ సహోదరులు ముస్లిం సహోదరులు మాట్లాడుతూ 1 మైనారిటీ భక్తుల సామాజిక న్యాయపరమైన పోరాటపటిమా 2 పేదరిక నిర్మూలనకై సేవా దృక్పథం కలిగి ఉండుటకై ఈ ఐక్యవేదిక తోడ్పడుతుంది 3 సట్ట సభలో రాజ్యాంగబద్ధమైన నామినేటి స్థానాలు ఏర్పాటు కొరకు ప్రయత్నాలు 4 ఈద్గాలు బరియల్ గ్రౌండ్ స్థల కేటాయింపు కొరకై ప్రయత్నాలు 5 కమిటీ నిర్మాణం కొరకై ప్రభుత్వం యంత్రాగ మనకు విన్నవించుట. 6 మతాలకు అతీతంగా మంచి కార్యక్రమాలకు త్యాగపూరితమైన పరిచర్యలు కొనసాగుతూ త్యాగపరమితమైన పరిచర్యలు కొనసా గించుటకు. 7 ప్రతి విధమైన మంచి పరిచర్య కొరకు గల్లి నుండి ఢిల్లీ కేంద్ర వరకు ఈ పోరాట పటిమ కొనసాగించుటకు వివిధ అంశాలపై మాట్లాడడం జరిగింది ఈ సమావేశంలో ముస్లిం పెద్దలు మౌలాల దైవజనులు సుందర్ రాజ్ మరియు విజయ్ కుమార్ భాస్కర్ వై బాబు క్రైస్తవ ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది

## సంతవేలూరు లో సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరించిన నాయకులు



నవంబర్ 28,2023 వరదయ్యపాలెం,నవంబరు28
సంతవేలూరు సచివాలయం ఆవరణలో సంతవేలూరు సర్పంచ్ నందయ్య, కువ్వాకొల్లి సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,స్థానిక ఎంపీటీసీ మణి ,వైసీపీ మండల కన్వినర్ నాయుడు దయాకర్ రెడ్డి,జేసీఎస్ కన్వినర్ కే వెంకటయ్య(చిన్న),ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయకులు దామోదర్ రెడ్డి,లక్ష్మణరెడ్డి,పరాందామరెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం నందు అధికారులు,నాయకులు సంక్షేమ పథకాల పట్టిక ను ఆవిష్కరించారు. సంతవేలూరు సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 25రకాల సంక్షేమ పథకాల ద్వారా 27,78,66,816/- లు అందించగా,పరోక్ష ప్రయోజనాలు (%అశీఅ ఐదీ%)8 పథకాల ద్వారా ? 10,64,79,881/- మొత్తం కలిపి 38,43,46,697/-రూపాయలు అందించారని ప్రజలకు,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం మురళీ,పంచాయతీ కార్యదర్శి హబీబ్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు



## దరఖాస్తు పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం.

కేవీబీపురం , నవంబర్ 28
కేవీబీపురం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పేదలకు భూ పంపిణీ కార్యక్రమం ద్వారా దరఖాస్తు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడం కొరకు భూ పంపిణీ కార్యక్రమం ద్వారా కేవీబీ పురం మండలంలోని 58 మందికి 47 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే 2024 ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి, ఉప తాహసిల్దార్ మునిరత్నం, ఎంపీడీవో రామచంద్ర, వైకాపా మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, జడ్పిటిసి సభ్యురాలు మూర్తి మునెమ్మ, వైకాపా నాయకులు లాల్ బాబు యాదవ్,శాస్త్రి రాజు, పట్టాభి రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలను పరిశీలించిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్




ఓజిలి
ఓజిలి మండలంలోని కురుగొండ లో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను మంగళవారం ఆయుష్ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి పరిశీలించారు. ఆయుర్వేద వైద్యశాలను ఆయుష్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ గా మార్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రోగులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను, ఓపి సేవలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందుబాటులో ఉండడంతో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, సిబ్బంది సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు యూఎస్ఏ కు చెందిన ప్రేమ్ నాథ్ కాళహస్తీశ్వర యూఎస్ఏ వారు శ్రీ స్వామి అమ్మ వాళ్లకు 003.501.000 వెండి సిల్వర్ బార్లను(5) స్థానిక శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో విరాళంగా ఇవ్వడం అయినది



## సామాజిక ఉద్యమ విప్లవానికి నాంది ప్రస్తావనె జ్యోతిబాపూలే

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
నంద్యాల పద్మావతి నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి మాల మహానాడు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగినది. ఈ మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి మహాసభకు మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేక లింగస్వామి,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్, మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు సర్వయ్య, గంటల గిరి, మాల మహానాడు నాయకులు రామసుబ్బయ్య, మేకల వెంకట్, శ్రీనివాసులు చింతకుంట, కోటపాడు ఏసేపు,వీరేషు రాష్ట్ర మాల మహానాడు మహిళా నాయకురాలు గుర్రం లక్ష్మి మొదలగు వారు వర్ధంతి సభలో పాలుపంచుకోవడం జరిగినది.
మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి తనదైన శైలిలో మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే ఒక సామాజిక విప్లవ ఉద్యమకారుడు అని, భారతదేశంలో కుల అస్పృశ్యతను కూకటి వేళ్లతో పెకలించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కుల దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయక తప్పదని, భారతీయతలో సామాజిక సమానత్వం మచ్చుకైనా కానరావడం లేదని, బ్రాహ్మణీయ మనువాద వ్యవస్థలోని తీవ్రతను ఆదోహ్ పాతాళానికి అనగ దదో క్కక పోతే ఈ సమాజంలో స్వేచ్ఛ సమానత్వం అనేది మచ్చుకైన కానరాదని, మనిషిని మనిషిగా మానవత్వపు జాడలు లేని కుల సమాజంలో భారతీయత జీవించేది ఎలాగని ఎంతో మనోవేదనతో విద్యనే ఆయుధంగా చేసుకొని కులరక్కసిని కూల్చటానికి సమాజంలో సమ సమాజ స్థాపన ధ్యేయంగా తన తుది శ్వాస వరకు పోరాడి స్వేచ్ఛ సమానత్వ హక్కును సాధించిన దీరోధాత్తు డు మహాత్మ జ్యోతిబాపూలే అని చెప్పక తప్పదని అందుకే తన భార్య అయిన శ్రీమతి సావిత్రిబాయి పూలే తో నిమ్మ జాతీయులకు బడుగు బలహీన వర్గాలకు దేశంలో మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసిన మహోన్నత మూర్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడక తప్పదని సమావేశంలో మాట్లాడడం జరిగింది.ద

## పూలేకు నివాళులర్పించిన టిడిపి నాయకులు.



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్ ఎండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, విత్తనాభివృద్ధి మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ విద్య లేనిదే వివేకం లేదు,వివేకం లేనిదే విజ్ఞానం లేదు. విద్యతోనే వివేకం విజ్ఞానం వస్తుందని జీవితాంతం దేశంలోని ప్రజలకు విద్యను నేర్పించిన దేశ మొదటి గురువు మహాత్మ జ్యోతిరావు పూలే. వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని,సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి..వెనుకపడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలకు విద్యావకాశం కల్పించాలని కృషి చేసిన సంఘసంస్కర్త సామాజిక అసమానతలను ఛేదించిన దార్శనికుడు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు.

## పేదలకు పట్టాలు ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి గడివేముల నవంబర్ 28:
గడివేముల మండలం కొర్రపోలురు గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో కొర్రపోలురు గ్రామంలో భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూములు పంచాలని అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న భూస్వాముల భూములను ఆన్లైన్ నుంచి తొలగించి పేదలకు పట్టాలు ఇవ్వాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి ఆత్మకూర్ తాలూకా అధ్యక్షురాలు మూర్తి జాబి కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకట శివుడు పాములపాడు మండల కార్యదర్శి ప్రసాద్ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ జిల్లా సమితి సభ్యుడు ఇమ్మానియేల్ కొర్రపోలురు గ్రామ కార్యదర్శి ఇబ్రహీం మహమ్మద్ భాష రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారంటీ


పెడన. నవంబర్ 28
మంగళవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలంలోని ముంజులూరు ఆముదాలపల్లి గ్రామాలలో పార్టీ నాయకులకు భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు జారీ చేయుట గురించి వివరిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీ సాదరబోయిన ఏడుకొండలు బంటుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కోనపురెడ్డి వీరబాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జీవిత రాజశేఖర్ ల ఇద్దరు కూతుళ్లు కూడా ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా గుర్తింపును అందుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందంతో పాటు మంచి టాలెంట్ ఉన్నప్పటికీ కూడా ఇండస్ట్రీలో హీరోయిన్ గా నిలదొక్కుకోవడం అంత సులువేమీ కాదు. వీటితోపాటు కాస్త అదృష్టం కూడా ఉండాలి. అంతే కాకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు కూడా కలిసి రావాలి. ఇక ప్రస్తుతం ఆ దిశగా తన లక్కును పరీక్షించుకునే ప్రయత్నం చేస్తుంది శివాత్మిక రాజశేఖర్. జీవిత రాజశేఖర్ ల ఇద్దరు కూతుళ్లు కూడా ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా గుర్తింపును అందుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక అందులో శివాత్మిక రాజశేఖర్ కూడా కెరీర్ మొదటి నుంచి కూడా విభిన్నమైన కథలు సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక ఆమెకు ఇప్పటివరకు సరైన ఛాన్సులు అయితే దక్కలేదు. కానీ సోషల్ మీడియా మాత్రం గ్లామరస్ ఫొటోస్ తో ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంది. రీసెంట్గా అమ్మడు బెడ్ అందంగా ఫోటోలు దిగి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. ఇక అందులో తన లెగ్స్ ఉండాల తో పాటు

# శివాత్మిక.. బెడ్ పై హీటెక్కించే గ్లామర్ ట్రీట్

అందమైన చూపులతో ఫాలోవర్స్ కు మంచి గ్లామర్ ట్రీట్ అయితే ఇచ్చింది. ఈ బ్యూటీ గ్లామర్ పాత్రలకు తప్పకుండా న్యాయం చేయగలదు అని కూడా పాజిటివ్ కామెంట్స్ అయితే వస్తున్నాయి. గతంలో ఇంతకంటే గ్లామరస్ ఫోటోలను ఈ బ్యూటీ పోస్ట్ చేసింది. అయితే ఈ ఫోటోలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయని ఫాలోవర్స్ రియాక్ట్ అవుతున్నారు. ఇక దొరసాని సినిమాతో వెండి తెరకు పరిచయం అయిన శివాని సరైన సక్సెస్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ తన టాలెంట్ తో అమ్మడు ఏదో ఒక సినిమాలో అవకాశం దక్కించుకునే ప్రయత్నం చేస్తుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళంలో కూడా సినిమాలు చేస్తున్న ఈ భామ వీలైనంతవరకు తన పాత్రలకు ప్రాధాన్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇక చివరిగా అయితే ఈ బ్యూటీ కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రంగమార్తాండ సినిమాలో నటించి మంచి గుర్తింపు అందుకుంది. కానీ ఆ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. శివాత్మిక సినిమాలు ఫలితాలు ఎలా ఉన్నా కూడా ఆమె నటనకు మాత్రం పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. మరి రాబోయే అమ్మడు తన గ్లామర్ కు తగ్గట్టుగా ఏమైనా అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి






# స్టైలిష్ లుక్స్ లో కిర్రాక్ జోడి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ బ్యూటిఫుల్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ఇటీవల ఇటలీలో గ్రాండ్ గా వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో మునిగితేలిన విషయం తెలిసిందే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ బ్యూటిఫుల్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ఇటీవల ఇటలీలో గ్రాండ్ గా వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో మునిగితేలిన విషయం తెలిసిందే. ఇక ఈ జంట వారి కమిట్మెంట్స్ ప్రకారం ఇండియా కు రాగానే మళ్లీ ఎప్పటిలానే షూటింగ్స్ లో బిజీ అయ్యారు. ఇక అప్పుడప్పుడు ఫ్యాన్స్ కోసం అయితే వారు ప్రత్యేకంగా దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉన్నారు. ముఖ్యంగా లావణ్య త్రిపాఠి మరింత గ్లామరస్ గా ఎప్పటికప్పుడు ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్ లిస్టులో అయితే చేరిపోతుంది. ఇక రీసెంట్ వరుణ్ లవ్ ఇద్దరు కలిసి మరొక స్పెషల్ ఫోటోషూట్ లో పాల్గొన్నారు. అందులో ఇద్దరు కూడా బ్రిటిష్ లుక్స్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వరుణ్ తేజ్ స్టైలిష్ గా సుటూ బూటుతో ఇంగ్లీష్ క్వీన్ గా సిద్ధమైన లవణ్యతో పోటోకు స్టిల్ ఇచ్చాడు. ఇక ఈ ఫోటోలు అలా పోస్ట్ చేశారో లేదో నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయాయి. పెళ్లి తర్వాత ఈ జంట మరింత జోష్ గా ఎప్పటికప్పుడు ఇలా వారి ఫాలోవర్స్ కు ఆనందాన్ని కలిగిస్తూనే ఉంది. ఇక చూడముచ్చటైన జంటను చూసినా అభిమానులు చాలా పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇదివరకే వీరు ఇద్దరు కూడా ఎంతో అందంగా కనిపించేవారు. ఇక పెళ్లి తర్వాత వారి ప్రేమ తో మరింత బ్యూటిఫుల్ గా కనిపిస్తున్నారు అని ఎప్పటికీ ఇలాగే ఉండాలి అని బ్లెస్సింగ్స్ అయితే ఇస్తున్నారు. ఇక ఇటలీలో నవంబర్ ఒకటవ తేదీన హిందూ సంప్రదాయ ప్రకారం లావణ్య వరుణ్ తేజ్ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు మెగా ఫ్యామిలీలోని హీరోలందరూ కూడా పాల్గొన్నారు. ఇక అంతే కాకుండా లావణ్య త్రిపాఠి ఫ్యామిలీకి సంబంధించిన వారు కూడా వేడుకలు పాల్గొన్నారు. ఇక ప్రస్తుతం వరుణ్ తేజ్ తో పాటు లావణ్య కూడా సినిమా షూటింగ్ లతో బిజీ అవుతుంది. వరుణ్ తేజ్ నెక్స్ట్ ఆపరేషన్ వాలెంటైన్ అనే సినిమా రాబోతున్నాడు. ఇక మట్కా అనే సినిమా కూడా షూటింగ్ దశలో ఉంది



# సామ్ అల్ట్రా గ్లామర్ డోస్.. మైండ్ బ్లాక్

ఇదిలా ఉంటే సమంత అప్పుడప్పుడు కొన్ని ఫ్యాషన్ ఈవెంట్స్ లో ప్రత్యక్షం అవుతోంది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫోటోషూట్ తో సందడి చేస్తోంది. సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ సమంత. ఈ బ్యూటీ ఈ ఏడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. వీటిలో శాకుంతలం డిజాస్టర్ కాగా ఖుషి ఎవరేజ్ టాక్ తో బయటపడింది. వీటి తర్వాత సినిమాలకి కొంత విరామం ఇచ్చిన అమ్మడు ప్రస్తుతం ఓ వైపు వెకేషన్స్ కి రెగ్యులర్ గా వెళ్తూ సేదతీరుతుంది. మరో వైపు ట్రీట్మెంట్ తీసుకుంటూ ఫిట్ నెస్ మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తోంది. కఠోర సాధనతో మరల మునుపటి అందం, వేగం అందుకోవాలని సమంత ప్రయత్నం చేస్తోంది. కంప్లీట్ గా ఏడాది పాటు యాక్టింగ్ కి గ్యాప్ ఇచ్చి తరువాత బిజీ అవ్వాలనే ఆలోచనలో ఉంది. హిందీలో సిటాడెల్ వెబ్ సిరీస్ కూడా కొన్ని ఎపిసోడ్స్ కంప్లీట్ చేసింది. వాటికి సంబందించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం నడుస్తోంది. సమంత చేతిలో రెండు, మూడు ప్రాజెక్ట్స్ అయితే ఉన్నాయి. మళ్ళీ ఆమె రెడీ అయినపుడు అవన్నీ తెరపైకి వస్తాయి. ఇదిలా ఉంటే సమంత అప్పుడప్పుడు కొన్ని ఫ్యాషన్ ఈవెంట్స్ లో ప్రత్యక్షం అవుతోంది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫోటోషూట్ తో సందడి చేస్తోంది. ఫ్యాన్స్ కి నిత్యం అందుబాటులో ఉంటోంది. సోషల్ మీడియా ద్వారానే సమంత అందరికి చేరువ అయ్యే ప్రయత్నం చేస్తోంది. తాజాగా సమంతకి సంబందించిన ఫోటోలు కొన్ని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కళ్ళజోడు పెట్టుకొని షర్ట్, జీన్స్ ధరించి ఏదో ఈవెంట్ కి అటెండ్ అయ్యింది. అందులో ఆమె స్టైల్ ని కెమెరామెన్ అందంగా బంధించారు. సమంత ఎలాంటి కాస్ట్యూమ్స్ వేసిన అవి ఫ్యాషన్ బ్రాండ్స్ గా మారిపోతాయని ఈ ఫోటో చూస్తున్న నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. స్టైలిష్ కి కేరాఫ్ అడ్రెస్ గా ఇప్పుడు ఇండియన్ ఫ్యాషన్ ప్రపంచంలో మారిపోయిందని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ ఫోటోలని సమంత ఫ్యాన్స్ ట్విట్టర్ లో వైరల్ చేస్తున్నారు. ఆమె ఫోటోలకి ఫ్యాన్స్ నుంచి ఏ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు



# యానిమల్ రష్మిక.. గ్రీన్‌లో ఘాటైన షో

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. సినిమాని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తుండడంతో అన్ని భాషల్లో మూవీ టీం వరుస ప్రమోషన్స్ చేస్తోంది. రణ్ బీర్ కపూర్ హీరోగా నటించిన ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ డిసెంబర్ 1న థియేటర్స్ లో సందడి చేయనుంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, ట్రైలర్ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబట్టాయి. సినిమాలో రష్మిక మరింత గ్లామర్ గా కనిపించబోతున్నట్లు ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్ చూస్తే అర్థమవుతుంది. ఇక ప్రమోషన్స్ లోనూ తన గ్లామర్ తో ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇలాంటి తరుణంలో తాజాగా సోషల్ మీడియాలో రష్మిక మందన కు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లిక్స్ రిలీజ్ చేసింది. ఈ ఫోటోల్లో రష్మిక మరోసారి తన గ్లామర్ తో అదరగొట్టేసింది. రష్మిక లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లెక్స్ రిలీజ్ చేస్తూ. " మా లక్ష్యం మజ్ను గా ఉండటమే.. రష్మిక మందన అది జరిగేలా చూసుకుంది" అంటూ పోస్ట్ లో పేర్కొంది. ఈ ఫోటోలో రష్మిక నియాన్ గ్రీన్ కలర్ సూట్ ధరించి హాట్ ఫోజులతో కుర్ర కారు మతులు పోగొట్టింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ రష్మిక గ్లామర్ కి ఫిదా అవుతూ..' గ్రీన్ సూట్ లో రష్మిక గ్లామర్ అదిరిపోయింది', 'ఈ ఫోటోల్లో రష్మిక చాలా హాట్ గా కనిపిస్తుంది', 'యానిమల్ బ్యూటీ టూ హాట్'.. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. దీంతో రష్మిక లేటెస్ట్ పిక్స్ సోషల్ మీడియా అంతటా వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే నెట్ ఫ్లిక్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మిషన్ మజ్ను' అనే సినిమాలో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ మల్హోత్రా హీరోగా నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక యానిమల్ విషయానికొస్తే.. అర్జున్ రెడ్డి మూవీ ఫేమ్ సందీప్ రెడ్డి వంగ ఈ సినిమాని డైరెక్ట్ చేశారు. సినిమాపై ఇప్పటికే ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ యాక్టర్స్ అనిల్ కపూర్, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాదర్ అండ్ సన్ బాండింగ్ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతోంది. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు

